# 'అబలలో సబలో'

## అన్నపూర్ణ



సికింద్రాబాద్ స్టేషన్‌లో గోదావరి ఎక్స్‌ప్రెస్ అర్ధగంట లేటని తెలిసేసరికి ఉస్సూరనిపించింది. "మరోపది నిమిషాల్లో ట్వంటీనైన్ ఉంది" అని అన్నయ్య ఓ చెంప చెబుతున్నాగాని ఆగకుండా, ట్రెయిన్ అందదేమోనన్న ఆదుర్దాకొద్దీ పది రూపాయలు దండగ పెట్టి "టాక్సీ"లో మమ్మల్నిక్కడికి చేర్చారు మావారు హెచ్.ఎం.టి. కాలనీనుంచి. తీరా స్టేషన్‌లో ఆ బండి ఆలశ్యం తెలిశాక నేను "అనవసరంగా పదిరూపాయలు ఖర్చు పెట్టాం" అన్నాను పైకి. మావారూ నాలాగే ఫీలవుతున్నట్లు ముఖం పెట్టారు. కానీ, మగవారు కాబట్టి, "ట్రెయిన్ టైంకే వస్తే మిస్సయ్యేవాళ్ళం కదూ?" అనన్నారు బింకంగా. అదీ నిజమే అనిపించి అంతటితో ఊరుకున్నాను.

ప్లాట్‌ఫారం మీద నేను ట్రంకు పెట్టె

ధర్మం విషయంలోనే కాదు;
అధర్మం విషయంలో కూడా
భార్య సహ(అ)ధర్మచారిణి
కావడం అభిలషణీయమా?

వాల్చుకొని దానిమీద కూర్చున్నాను. చంటి వాడు నా ఒళ్ళో ఉన్నాడు. ఆరేళ్ళ బుజ్జి ప్రక్కనే సూట్‌కేస్ ఉంటే దానిమీద కూర్చోబోయింది. "సూట్‌కేస్ మీద ఎందుకే? పాడైపోతుందని" దానికీ నా ప్రక్కనే చోటిచ్చాను. మా వారు "ఇపుడే వస్తా" అని వెళ్ళారు క్యాంటీన్ వైపు.

"ట్రెయిన్‌లో సీట్లు దొరకటం కష్టం. ఇబ్బందిపడతారు. సూపర్‌ఎక్స్‌ప్రెస్‌లో వెళ్ళండి" అని అన్నయ్య సలహా యిచ్చాడు. మాకూ బస్ ప్రయాణమైతేనే సుఖం అనిపించింది. అయితే హైద్రాబాద్ నీళ్ళు పడకోఏమో రెండు రోజుల నుంచీ మా యిద్దరు పిల్లల ఆరోగ్యమూ సరిగా ఉండటంలేదు. మాట్లాడితే మా బుజ్జి "అవతలికి, ఇవతలికి" అంటుంది......... చంటాణ్ణి గురించి చెప్పేపనేలేదు.. బస్ ఆగిన చోట మనకు అవసరం ఉండదు. మనకు అవసరమైన చోట బస్ ఆగదు.... అసహ్యం.. ట్రెయిన్ అయితేనే వాటర్ ఫెసిలిటీస్‌లాంటివి ఉంటయ్. అది ఆగినా నడుస్తున్న మనకు ఇబ్బంది ఉండదు.... అసలు మధ్యాహ్నం గోల్కొండకే మా ప్రయాణం పెట్టుకున్నాం. అయితే అమ్మ చాదస్తం. అప్పటికి ద్వాదశి ఘడియలు ఉన్నాయ్. వద్దంది. రేపు ఉదయం తప్పక మా వారుడ్యూటీలో జాయినవ్వాలి. అందుకే విజయవాడకు ఈ రిస్కు ప్రయాణం పెట్టుకున్నాం.

మా వారు నాకేవో తినటానికి తెచ్చారు. మా బుజ్జికి బిస్కెట్ల పొట్లం ఇచ్చారు.

*  *  *

బండి వచ్చాక జన సందోహం మధ్య మేం ఆర్డినరీ కంపార్టుమెంటు కనుక్కొని అందులో చేరేసరికి బ్రహ్మప్రళయమైపోయింది.... ఇక కూర్చోవటానికి సీట్ల మాట తలుచుకుంటే నిజంగా నాకు ఏడుపే వచ్చింది....ఈ పసివాణ్ణి చంకనేసుకొని ఎంతసేపని నిలబడటం?........చీకటివెంట వెలుగురాక మానదన్నట్లు నేను కాసేపు అలా బాధపడుతూ నిలబడటాన్నిచూసి, ఓ బెంచీమీద అప్పటివరకు ముడుచుకొని పడుకొనున్న ఓ ముసిలావిడ లేచి కూర్చొని "రామ్మా. వచ్చి కూర్చో" అంటూ సీటుయిచ్చింది(పుణ్యాత్మురాలు!). నేను వెళ్ళి ఆవిడవైపు కృతజ్ఞతగా చూసి బెంచీ చివర ఎలాగోలా సర్దుకు కూర్చున్నాను....మావారు డోర్ మూసేసిఅక్కడ ట్రంకుపెట్టె పర్చుకొని బుజ్జిని ప్రక్కన పెట్టుకు కూర్చున్నారు. సూట్‌కేసుకూడా అక్కడే ఉంది.

ట్రెయిన్ కదిలింది... చల్లనిగాలి మొదలైంది.

నా ఎడమ ప్రక్కన విండో దగ్గర ఎదురు బొదురుగా ఉన్న రెండు సింగిల్ సీట్లలో ఓ యువ భార్యా భర్తల జంట కూర్చొని వుంది. రెండు సీట్ల మధ్యగల


# దేశంలో పెద్ద పోటీ

## వైద్య కళాశాలలో సీటు కోసం

## సీట్లు పరిమితం - పోటీ అపరిమితం

ఒక్క సీటుకు- 15 మంది పోటీ, సీట్ల సంఖ్యను. పోటీ చేసేవారి సంఖ్యను చూస్తే మా ఫలితాలను చూసి ఆశ్చర్యపడతారు- ఇండియాలో ఇన్ని సీట్లను సాధించిన సంస్థ మరొకటి లేదని అందరూ అంగీకరిస్తారు. అందుకే కొందరు అసూయ పడ్డారు. మరి కొందరు అనుకరించారు. అయినా ఆచరణలో మా ఫలితాలను మించలేదు. కారణం మీరే ఊహించుకోండి. వందలాది విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా తయారుచేసిన ఆంధ్రుల ఏకైక విద్యాసంస్థ.

1976లో డాక్టర్లయినవారి వివరాలు చూడండి: ఈ విధంగా వాస్తవాలను ఎవరైనా ఎప్పుడైనా ప్రకటించారేమో ఆలోచించండి సత్యమే జయిస్తుంది. కష్టమే ఫలిస్తుంది అని మీరూ నమ్ముతారు.

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 10053 | 10072 | 10106 | 10192 | 10219 | 10223 | 10249 | 10274 | 10280 |
| 10306 | 10324 | 10371 | 10381 | 10400 | 10427 | 10444 | 10467 | 10468 |
| 10514 | 10577 | 10617 | 10624 | 10632 | 10642 | 10736 | 10823 | 10848 |
| 10849 | 10870 | 10888 | 11005 | 13052 | 13055 | 13082 | 13111 | 13112 |
| 13113 | 13195 | 13197 | 13212 | 13214 | 13271 | 13302 | 13307 | 13348 |
| 13400 | 13622 | 13839 | 13887 | 13930 | 13957 | 13959 | 14003 | 14063 |
| 14112 | 14249 | 14321 | 14358 | 14377 | 14420 | 14421 | 14450 | 14604 |
| 14695 | 14839 | 14892 | 14894 | 14900 | 14994 | 15160 | 15247 | 15248 |
| 15251 | 17199 | 17215 | 17243 | 17269 | 17342 | 17370 | 17459 | 17739 |
| 17744 | 17830 | 19001 | 19010 | 19014 | 19019 | 9035 | 19038 | 19039 |
| 19040 | 19053 | 19065 | 19099 | 19175 | 19176 | 19184 | 19310 | 19361 |
| 19440 | 19467 | 19882 | 19912 | 20038 | 20081 | 21062 | 22239 | 22433 |
| 22674 | 22701 | 23001 | 23195 | 26106 | 26151 | 26369 | 26465 | 28007 |
| 28031 | 28048 | 28052 | 28054 | 28138 | 28171 | 28210 | 28245 | 28273 |
| 28275 | 28280 | 28314 | 28319 | 28339 | 28341 | 28350 | 28374 | 28382 |
| 28490 | 28504 | 28524 | 30304. | | | | | |

1976 మెడికల్ ఎంట్రన్సుక్లాసులు ఏప్రిల్ 25 నుండి.
బాలికలకు మాత్రమే హాస్టలు వసతి గలదు.

# రవి కళాశాల

బ్రాడీపేట : : గుంటూరు-2

ఫోన్సు : 20917, 21192, 21545

C. V. N. ధన్ M. A:
డైరెక్టర్
C. రమానీలక్ష్మి M.A:M.Ed:
ప్రిన్సిపాల్.

ఖాళీస్థలంలో ఒక దానిమీద ఒకటి రెండు సూట్‌కేసులు పెట్టి ఎత్తు బల్లలా చేశారు. దానిమీద ఓ తెల్లని టవలు పరిచి వుంది.

బండి సాగిన కొద్దిసేపటికి – భర్త ఏమిటో కళ్ళతో సౌంజ్ఞచేశాడు. ఆ యువతి అతడి మాట ప్రకారమే తన ప్రక్కనే వున్న ప్లేయింగ్ కార్డ్స్‌సెట్ తీసింది—

“టెన్‌లు ఆడదాం” అన్నాడతడు.

“వద్దు. ఫైవ్‌లు చాలు.”

“నెట్ క్యాష్..”

“కాదు. డ్యూ. ఇంటికి వెళ్ళిన తర్వాతే ఇచ్చిపుచ్చుకోవటాలు..”

“సరే.... నోట్ చేస్తాను” పెన్ను, కాగితం బయటికి తీశాడు.

ఆమె ముక్కలు పంచుతోంది.

కంపార్టుమెంటులో కొంతమంది అప్పుడే నిద్రకు జారుకున్నారు.... నాతో పాటు మెలకువతోవున్న కొందరు వాళ్ళ వైపే వింతగా చూస్తున్నాం.

“ఏమిటమ్మా ఆ విపరీతం? ఇంట్లో- భార్యాభర్తలు కనుక ఏదో సరదాగా ఆడుకోవటం- ముచ్చట కానీ- రైల్లో ఇంతమంది ముందు సిగ్గు ఎగ్గులేకుండా ఏమిటా ఆటలు?.... వాళ్ళు ఆడేది డబ్బు ఆటేనా?” నా ప్రక్కనే ఉన్న ముసలావిడ సన్నగా నన్నడిగింది.

“ఆ డబ్బులాటే” అన్నాను నేనూ సన్నగానే.

ఆ యువతివి పాము చెవులు గాబోలు. మా యిద్దరివైపు అదో మాదిరి చూసి- మళ్ళీ తల తిప్పేసుకొంది.

“కలికాలం అంటారు ఇదే!” అని వ్యాఖ్యానించేసి తల వెనక్కువాల్చి కళ్ళు మూసుకొంది ముసిలావిడ.

ఒకటిరెండు ఆటలైయ్యాయి. అతడే ‘షో’లుచేసి సగర్వంగా కాగితం మీదికి ఎక్కిస్తున్నాడు పాయింట్లు. ఆ యువతి నవ్వు ముఖంతోనే అంగీకరిస్తోంది తన ఓటమిని.

వాళ్ళది అన్యోన్య దాంపత్యం అనిపించి ముందు సంతోషించినా రైల్లో అంతమంది (పబ్లిక్) ముందు డబ్బులాట ఆడటం మాట తలుచుకొని తర్వాత విచారించాను. అతడు “నెట్ క్యాష్” అనటం, ఆమె ‘డ్యూ’ అనటం....ఆలు మగలైన వాళ్ళిద్దరి మధ్య బాకీలు ఇచ్చి పుచ్చుకోవటాలు! “ఏమిటి ఈ విడ్డూరం?” దీన్ని గురించే నాలోనేను తర్కించుకొంటున్నాను. ఆ ముసిలావిడ అన్నట్లు “ఇంటి దగ్గర ఏదో సరదాగా ఆడటం అదీ ముచ్చట!....మరి ఇంతమంది ముందేమిటి అసహ్యంగా?”

మావారు నేను మామధ్య ఎంతప్రేమ ఉన్నా నలుగురిలో విచ్చలవిడిగా మాట్లాడుకోవటానికిగానీ. చే ంచేయి పట్టుకొని చెట్టాపట్టా లేసుకు తిరగటానికిగానీ - ఏమిటో భయపడతాం.... మా వారున్నారంటే - ఎదురుగా మా బుజ్జి కనిపిస్తేనే నా మీద చెయి వెయ్యబోయి ఆగిపోతారు. ఇక అత్త, మామ, మరదలు - వీళ్ళను చూస్తే భోంచేసేటప్పుడు కూడా నాతో మాట్లాడవలసి వస్తుందని కావలసిన ఆధరువులు నోటితో అడగరు. నేనే చూసి ఆయనకు కావలసినవి కనిపెట్టి మరీ వడ్డించాల్సొస్తుంది.

“ఆడది ఆడదే. మగాడు మగాడే.... మనమూ అన్ని విషయాల్లోనూ వాళ్ళతో సమానంగా సరితూగాలంటే ఎలా?.. మగవాడికి ఏవిధంగానూ తీసిపోదు ఆడది” అని ఉపన్యాసాలు దంచే ఆడదాన్నే అర్థరాత్రి రెండో ఆట సినిమాకు వెళ్ళి ఒంటరిగా ఇంటికి తిరిగి రమ్మను తెలుస్తుంది!” అని వాదిస్తుంది మా అత్తగారు. ఈ అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో కూడా!....

మా పెళ్ళికాని మరదలు తల్లితో ఆ విషయమై వాదించి తల బద్దలు కొట్టుకొంటుంది. అయినా వినదు. నేను పరాయిగా వచ్చిన కోడల్ని కనుక, ఆవిడతో వాదనే పెట్టుకోను. ఇక మా మామగారున్నారంటే ఇప్పటికీ ఆడవాళ్ళం ముగ్గురం వున్నా- మమ్మల్ని సినిమాకు వెళ్ళనివ్వరు. మాకు రక్షణగా (మగవారు) ఆయనైనా వస్తారు. లేదా మా వారినైనా తోడు పంపుతారు.... పెళ్ళైన కొత్తల్లో మావారు, నేను కలిసి సినిమాలకు, షికార్లకు వెళ్ళిన ఘట్టాలున్నాయ్ అనుకోండి.... పిల్లలు పుట్టి వాట్ని పాడుచేశారు.

....భువనగిరి.... తర్వాత చాలా చాలా స్టేషన్‌లు దాటిపోతున్నాయ్.... అప్పుడే మా వారికి పని కల్పించింది మా బుజ్జి.... ఆయన సామాన్లు చూస్తాండమని నాకు చెప్పి దాన్ని తీసుకొని “లేవెట్రీ” వైపు వెళ్ళారు. ఒళ్ళో వున్న మా చంటాడు నాకు ఎప్పుడు పని పెడతాడో అనుమానంగా ఉంది నాకు....ప్రక్కనే కూర్చున్న ముసిలావిడ సన్నగా గుర్రు పెడుతోంది.

వాళ్ళు అలాగే ఆడుతున్నారు....ఇపుడు ‘షో’ చూపటంలో ఆ యువతిదే పైచేయిగా ఉంది. ఓటమి ఎదురవుతోందని గామాలు ఆమె భర్త ముఖంలో రంగులు మారిపోతున్నాయి.

మావారు బుజ్జితో తిరిగివచ్చి యధాస్థానంలో కూర్చున్నారు.

ఉన్నట్లుండి ఆ యువతి భర్త క్రింద బ్యాగ్‌లోంచీ ఓ బాటిల్, గ్లాసు బయటికి తీశాడు. తర్వాత ఆ సీసాలో ద్రావకాన్ని కొంచెంగా గ్లాస్‌లోపోసి తిరిగి ఆ సీసా మూతపెట్టి దాచేశాడు. అదేదో మత్తు పదార్థానికి సంబంధించినది అనుకున్నాను. ఆ గ్లాస్‌లో ద్రవాన్ని తాను రెండు గుటకలు మ్రింగి, మిగిలింది ఆ యువతికిచ్చాడు.

అతడిచ్చాడు ఇంతే చాలని ఆమె త్రాగ లేదు.

“సోడా లేకుండా ఎట్లా?.. గొంతు మండుతుంది....” నసిగింది.

“అందుకేగా సింపుల్‌గా ఇచ్చింది!.... త్రాగెయ్..” అన్నాడు అతడు సిగరెట్ ముట్టిస్తూ.

—అలాగే ఆమె త్రాగేసింది.

—వాళ్ళ ఆ తీరు గమనించిన నా చేయి గుండెల మీదికి వెళ్ళింది.. వాళ్ళ ధోరణి చూస్తుంటే నాకు అంత భయంవేస్తోంది!.... “ప్రభుత్వం మద్యపాన నిషేధం వెంటనే అమలుపరచాలి. లేకపోతే దేశంలో మగవాళ్ళతోపాటు ఆడవాళ్ళు త్రాగుడుకు బానిసలవుతారు” అని అనిపించింది నా మట్టుకు నాకు.... అతడికి సిగ్గు లేకపోతే లేకపోయింది. ఆడదికదా, ఆమెకైనా ఉండ. ఖర్లా బుద్ధి?

“....తిసుకో.,” అతడు ఓ సిగరెట్ కూడా ఆఫర్ చేయబోయాడు ఆమెకు.

దాంతో నా గుండెలో గుబగుబలు ఎక్కువైయ్యాయి.

ఆమె నా వైపు, నా వెనక బెంచీలవైపు చూసి, “వద్దండీ.... చాలామంది మనవైపే చూస్తున్నారు.” అంది బిడియంగా- ఇపుడు అనిపించింది ఆమె ఓ తెలుగు ఆడపడుచేనని.

అయినా అతడు వింటేనా? “నువ్వు మాట తప్పుతున్నావ్ అయినా వాళ్ళెవళ్ళ గురించో మనం ఝడిసేది ఏమిటి? నేను చెబుతున్నాను, తీసుకో” శాసిస్తున్నట్లుందతని స్వరం.

తప్పదన్నట్లే తీసుకొంది ఆమె.... అతడే అగ్గిపుల్లగీసి వెలిగించాడు. పొగ లోపలికి పోయి ఆమె ఉక్కిరి బిక్కిరి అయింది. వెనకనుంచి వెకిలిగా నవ్వులు వినవచ్చాయి. అయినా అతడు చీమునెత్తురు చచ్చినవాడిలా ఎవర్నీ పట్టించుకోవటం లేదు. ఆ యువతి ముఖం మాత్రం పాలిపోయి “దగ్గు వస్తోంది త్రాగలేనండి” అని ఆ సిగరెట్‌ను అవతల పారేసింది, రెండో సారి నోట్లో పెట్టకుండానే.

నామట్టుకు నాకు అనిపించింది. “అసలా యువకుడు ఇండియాలో పుట్టవలసినవాడు కాదు, సభ్య సమాజంలో ఉండవలసినవాడు కాదు” అని ఇపుడు తెలిసివచ్చింది. ఆ యువతి పేకాడినా, త్రాగినా, సిగరెట్ ముట్టించినా అది అతడి ఆజ్ఞాపన మీదే చేస్తోంది....ఆడదాన్ని సంఘంలో హీనాతి

హీనంగా నిలబెట్టే ఇలాంటి వాళ్ళను గవర్నమెంట్ కోర్టు విచారణ లేకుండానే షూట్ చేసెయ్యాలి.

ఆడుతూనే ఉన్నారువాళ్ళు. ఖాజీపేట జంక్షన్ వచ్చింది. మా కంపార్టుమెంట్‌లో కొందరు ముఖ్యంగా నా ప్రక్కన ముసిలావిడ దిగేసింది. నేను ఇదే అదను అనుకొని ఆ చోటులో గుడ్డ పరిచి చంటివాణ్ణి పడుకోబెట్టేశాను. ఒకరిద్దరు ఎక్కినా వాళ్ళెక్కడో సర్దుకున్నారు. నాకు కూర్చోవటానికి విశ్రాంతి దొరికింది....మావారు, బుజ్జి కూర్చొనే నిద్రపోతున్నారు....

....ఆ యువతి భర్త ఏం అవసరమొచ్చిందో - క్రిందికి దిగాడు.

"మీరేవూరు వెళ్తున్నారు?" అడిగిందామె నా వైపు తిరిగి - మళ్ళీ అలాంటి అవకాశం చిక్కదేమో అన్నట్లు.

"విజయవాడ" అని చెప్పాను.

"నేనూ అక్కడికే.... మా పుట్టినిల్లు అక్కడే వుంది.." అని చెప్పి. నా పేరడిగి తెలుసుకొని తనపేరు "జ్యోత్స్న"గా ఎరిగించింది. తర్వాత—

"మావారి ఉద్యోగరీత్యా మేం హైద్రాబాద్‌లో వుంటున్నాం.. రేపు రాత్రికి మా చెల్లెలు పెళ్ళి.. మావారికి బస్ ప్రయాణం గిట్టదు.. సర్వసామాన్యంగా ఆయనెక్కడికీ బయలుదేరరు. స్వంత చెల్లెలి పెళ్ళికి వెళ్ళకపోతే బావుండదుకద? .... నా బలవంతంతోటే ఆయన వస్తున్నారు...." అని చెప్పింది.

"అలాగా!" అని ఊరుకున్నాను.

"ట్రెయిన్‌లో నేను ప్రవర్తించిన తీరు సాటి ఆడదానిగా మీకు బాధ కలిగించి వుండవచ్చు." గతుక్కుమన్నాను నేను.


"సంబంధం మంచిదని పదివేల కట్నం పోసి ఆయనకిచ్చి చేశారు నన్ను. అయితే నా కంటే ముఖ్యమైపోయాయి ఆయనకు ఆ దురలవాట్లు. డబ్బుకోసం ఎటూ గత్యంతరంలేక ఆయన ఉద్యోగం చేస్తున్నారు. తప్పితే నిజానికి ఆయనకు ఆ ఉద్యోగమూ చేయాలని లేదు.ఆఫీసు.అది వదిలితే క్లబ్. ఇంటిపట్టున క్షణం ఉండటంలేదు.... అటువంటాయన్ని ఎలా నా దారిలోకి తెచ్చుకోవాలా? అని చాలా చాలా ఆలోచించాను.... చివరికి ఆయన నా దారికి రారని తెలిసి నేనే ఆయన దారికి మళ్ళాను, ఇందువల్ల కలిగిన ఉపయోగం ఆయన ఇంటిపట్టున నా కళ్ళెదుట ఉండటం. కావలసిన స్నేహితులు ఇంటికే వస్తారు....ఇపుడు నేనూ ఆయనతో సమంగా పేకాడ గలను" స్నేహితు లెవరూ రానిరోజు నేనే కాలక్షేపం ఇస్తున్నాను. మిగిలిన అలవాట్లు ఆయన కోసమనే నేను వాటికి దగ్గరవుతున్నాను...."

ఆమె అలా చెబుతుంటే నా గుండె అంతా తెడ్లతో దేవినట్లవుతోంది.

"నాకొక నమ్మకముంది విశాలాక్షి గారూ! ఏదో ఓనాడు ఆయనంతట ఆయనే మారిపోతారు నా విషయంలో. ఎందుకంటే అందంగా ఉంటానని నేనంటే ఆయన ఒక విధంగా ఇష్టపడుతూనే ఉంటారు. ఇక ఇది సభ్యసమాజం. ఎన్నో వ్యసనాలకు దాసులైన మగవాళ్ళ విషయంలో అది ఉపేక్ష వహించినా ఆడదాని విషయంలో అది అడుగడుగునా పట్టి పట్టి చూస్తుంది. స్త్రీ తప్పుదారి పట్టినట్లు ఏ కొంచెం అనుమానంగా తోచినా అది క్షమించి వదిలిపెట్టదు. లోకం దృష్టిలో "నేను దారితప్పుతున్న ఆడదాన్ని". కనుక ఎప్పుడో ఓప్పుడు - ఏదో సందర్భంలో - ఏదో రూపంలో నన్ను పరాభవించ యత్నించక మానరు సాటి మనుష్యులు.. వాళ్ళ మధ్య తన భార్య అవమానం పొందబోవటాన్ని గమనించిన - అప్పుడు ఆయన గుండెలు మండిపోవాలి. అంతటికీ మూలం ఏమిటన్న ఆలోచన బయలుదేరాలి.. దీని కంతటికీ కారకుణ్ణి నేను కద?' అన్న పశ్చాత్తాపం ఆయన హృదయంలో రగుల్కొవాలి.. అప్పుడూ - ఆయన నాదారిలోకి వచ్చేది!.. అంతవరకు నేను ఆయన చెప్పినట్లే నడుచుకుంటాను. ఏదైనా ఆడదానిలో ఏమాత్రం బలహీనతలు కనిపించినా - అది పతనమైందాకా వదిలిపెట్టదు ఈ లోకం.. అటువంటిదాన్ని పూర్తిగా పరాభవిస్తేగాని దానికి శాంతి ఉండదు. నేను ఎప్పుడు ఎలా పరాభవింపబడ్డా అది ఆయన కళ్ళముందే జరగాలి నేను మనసా వాచా కోరుకొనేది ఇదే."

ఆమె చెబుతున్నది వింటుంటే వజ్రాన్ని వజ్రంతోటే కోయాలన్న లోకనైజం గుర్తువస్తోంది.ఆమె ఆ ఆలోచనలు, దూరదృష్టి నాకు ఆశ్చర్యంతోపాటు ఆనందమూ కలిగించాయి. ఆమె ఏం చేసినా తన భర్తను గురించే. అతడు మంచి దారిలోకి రావాలనే కోరుకొంటోంది. మన పురాణాలు నిర్వచించిన పాతివ్రత్యధర్మం భర్త అడుగుజాడల్లో నడవమనేగా?.... అందుకు అనుగుణంగానే అయినా ఆమె తెలిసి తెలిసి ముళ్ళబాటలోనే నడుస్తోంది. చివరికి ఆమెకు ప్రాప్తించేది పూలపాన్పో, ఇనపశయ్యో మరి? కాలమే నిర్ణయించాలి, అయితే ఒక ప్రశ్న. ఇలా ఎందరు ఆడవాళ్ళు చేయగలరు ఈ దేశంలో. చాలామంది చేయలేరు .... ఎవరో అబలల్లో సబలలైన ఆమెలాంటి వాళ్ళకే అది సాధ్యం...."

అంతలోనే ఆమె భర్త వచ్చాడు. మా మధ్య మాటలు ఆగిపోయాయి. విజయవాడ స్టేషన్‌లో దిగాక "వస్తానండి" అని మాత్రమే ఆమె అంది. నాకు ఆ మాత్రపు మాటకూడా పెగిలి రాలేదు ఖంగున. అడ్రసు తెలియకపోయినా జీవితంలో ఆమె ఎప్పుడూ నా స్మృతి పథంలోనే ఉంటుంది. ★



"ఉత్తమురాలు"లో గుమ్మడి, జయంతి